సాక్షి విజయనగరం

గురువారం । 5 । సెప్టెంబర్ । 2024

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ర్యాలీ



గరివిడిలో ర్యాలీ చేస్తున్న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాలమహానాడు నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాలమహానాడు ఆధ్వర్యంలో గరివిడిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కొండపాలెం మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం తహసీల్దార్ బంగార్రాజుకు వినతిపత్రం అందజేశారు. మాలమహానాడు గరివిడి మండల అధ్యక్షుడు టొంపల సంజీవరావు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని, ఎస్సీల ఐక్యతకు భంగం కల్పించే వర్గీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాలమహానాడు నాయకులు పి.చంద్రరావు, గంటాన అప్పారావు,బూర సూర్యనారాయణ, బి.పోలీసు, లోపింటి రాంబాబు, మాల మహిళా కార్యకర్తలు, మాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

హెచ్ఐవీపై అవగాహన అవసరం

- జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు మేనేజర్ గౌరి



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

విజయనగరం ఫోర్ట్: హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు మేనేజర్ కె.గౌరి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల నుంచి జొన్నగుడ్డి వరకు బుధవారం హెచ్ఐవీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవీ రోగులపై వివక్ష చూపకూడదని తెలిపారు. హెచ్ఐవీ సోకిన వారు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏఆర్టీ కేంద్రంలో ఇచ్చే మందులు వాడి మంచి పౌష్టికాహారం తీసుకుంటే జీవితకాలాన్ని పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సుధ, డి.అప్పారావు, వై.శ్రీనివాసరావు, కె. వెంకటరమణ, ఎం.కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

అభిమాన నేతకు వినూత్న శుభాకాంక్షలు



స్కూబా డైవింగ్ చేస్తూ సముద్ర గర్భంలో చిన్నశ్రీను దంపతుల ఫొటోతో శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమాని మహేష్

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కన్వీనర్, విజయనగరం జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఓ అభిమాని వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాధారణంగా పూలదండలు, పుష్పగుచ్ఛాలు, గుడిలో అభిషేకాలు, శాలువాలతో శుభాకాంక్షలు చెబుతుండడం చూస్తుంటాం. శ్రీకాకుళానికి చెందిన యడ్ల మహేష్ సముద్ర గర్భంలో స్కూబా డైవింగ్ చేస్తూ మజ్జి శ్రీనివాసరావు, పుష్పాంజలి దంపతుల ఫొటోను ప్రదర్శిస్తూ హ్యాపీబర్త్‌డే బాస్ అంటూ శుభాకాంక్షలు తెలిపాడు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹111	₹192	₹202



● గురువుకు వందనం

ఉపాధ్యాయుడి నుంచి దేశ ప్రథమ పౌరునిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటాం. ఈ సందర్భంగా మెంటాడ మండలం జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సర్వేపల్లి ఆకారంలో ఏర్పడి గురుపూజోత్సవానికి బుధవారం స్వాగతం పలికారు. టీచర్‌గా, పాలకునిగా ఆయన అందించిన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– విజయనగరం అర్బన్

● సబ్బుబిళ్లపై సర్వేపల్లి చిత్రం



కొత్తవలస మండలం దెందేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్ జి.పరమేశ్వరరావు సబ్బుబిళ్లపై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాన్ని గీసి అబ్బురపర్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్–5 సందర్భంగా ఈ చిత్రాన్ని గీశారు. ఆయన కళానైపుణ్యాన్ని పలువురు ప్రసంశించారు.

– కొత్తవలస

సీబీఎం ఫర్ సేల్..!

- వందేళ్ల సీబీఎం పాఠశాలను కనుమరుగు చేసేందుకు సన్నాహాలు!
- విద్యార్థినులకు టీసీలివ్వాలని, పాఠశాలను మూసేయాలని ఒత్తిళ్లు
- రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కొట్టేసేందుకు పెద్దల స్కెచ్!
- సంస్థ పేరిట ఉన్న స్కూల్ స్థలం ఇటీవలే జిరాయితీగా మార్పు
- చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే బేబీనాయన
- అయినా రిజిస్ట్రేషన్‌కు పావులు కదుపుతున్న ప్రభుత్వ పెద్దలు!

ఆ పాఠశాలది వందేళ్ల చరిత్ర. వేలాది మంది బాలికలను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థినులకు బంగారు భవిష్యత్తును అందించిన గొప్పపేరు. కార్పొరేట్ పాఠశాలల రాకతో ఆ పాఠశాలకు క్రమేపీ ఆదరణ తగ్గింది. ఇదే అదునుగా చేసుకుని పాఠశాలను మూసేసి రూ.వంద కోట్లు విలువైన పాఠశాల స్థలాన్ని కొట్టేసేందుకు స్కెచ్ రెడీ అయింది!. అధికారులు సాక్షిగా ఫైళ్లు చకచకా కదులుతుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు ఆందోళన చెందుతున్నారు. సీబీఎం బాలికోన్నత పాఠశాల విక్రయ కథను తెలుసుకోవాలంటే బొబ్బిలి వెళ్లాల్సిందే.!



సీబీఎం పాఠశాల

బొబ్బిలి: బొబ్బిలి, పరిసరాల్లోని 14 మండలాలకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పి బంగారు భవిష్యత్తునందించిన సీబీఎం పాఠశాలకు తెరపడనుందా? సీబీఎం సంస్థకు చెందిన ఈ పాఠశాల నిర్వహిస్తున్న సుమారు వంద కోట్ల రూపాయల విలువైన స్థలం విక్రయానికి పత్రాలు సిద్ధమయ్యాయా? ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల చూస్తే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పాఠశాల మూసివేస్తున్నట్టు, ఇక్కడ చదువుతున్న 18 మంది బాలికలను వేరే పాఠశాలకు తరలించాలంటూ విద్యాశాఖ జారీచేసిన ఉత్తర్వులను పాఠశాల హెచ్ఎం సునేత్రికి డిప్యూటీ ఈఓ మోహనరావు అందజేశారు. ఇది తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు.. ఇటీవల జరిగిన పాఠశాల విద్యాకమిటీ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓల సమావేశంలో తమ పిల్లలను వేరే పాఠశాలలకు పంపేదిలేదని తెగేసి చెప్పారు. అవసరమైతే మాతో పాటు మేం చేస్తున్న కూలీ పనులకు తీసుకు పోతామని ఖరాకండీగా చెప్పారు. సమావేశం జరిగిన కొద్దిరోజులకే విద్యాశాఖ నుంచి లెటర్ రావడంతో పాఠశాల స్థలాన్ని కబ్జాచేసేందుకు తెరవెనుక పెద్ద తతంగమే జరుగుతుందని తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఇతర విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఇదీ కథ..

1921లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం ఎటువంటి ఫీజులు లేకుండా పేద, రైతు కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యనందించేందుకు సీబీఎం పాఠశాలను, వసతి గృహాన్ని ఏర్పాటుచేసింది. అప్పటి నుంచి ఇక్కడ చదువుకుని ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడినవారెందరో ఉన్నారు. 1975లో సీబీసీఎన్‌సీ అనే సంస్థను ఏర్పాటుచేసి పాఠశాల బాగోగులను చూసేలా కొన్ని నిబంధనలను రూపొందించారు. ఏడేళ్ల కిందటి వరకు రెడ్డి సూర్యం ఆఖరి కరస్పాండెంట్‌గా ఉండేవారు. ఆమె ఆకస్మికంగా మృతి చెందడంతో ఎవరినీ కరస్పాండెంట్‌గా ప్రభుత్వం నియమించలేదు. బొబ్బిలి నడిబొడ్డున ఉన్న ఈ స్థలంపై అప్పటి నుంచి పలువురి కళ్లు పడ్డాయి.

ఎమ్మెల్యే వారిస్తున్నా...



కలెక్టర్‌కు ఎమ్మెల్యే అందజేసిన వినతిపత్రం

పాఠశాల మూసివేత వల్ల విద్యార్థులు నష్టపోతారని, పాఠశాల గుర్తింపును రెన్యువల్‌చేసి కొనసాగించాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన గత నెల 19న కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ముత్తాబత్తుల రత్నకుమార్, దాసరి యోకోబు అనే ఇద్దరు వ్యక్తులకు సీబీసీఎన్‌సీతో సంబంధం లేదని హైకోర్టు 2000 సంవత్సరంలో తీర్పు చెప్పిందని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరివురిపై అనేక క్రిమినల్, సివిల్ కేసులు న్యాయస్థానాల్లో నడుస్తున్నాయని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆయన కలెక్టర్ వివరించారు. అయితే, ఎమ్మెల్యే వినతిని కనీసం పట్టించుకోకుండా పాఠశాల స్థల విక్రయానికి ఆటంకాలు లేకుండా పాఠశాలను మూసేయాలని కూటమి ప్రభుత్వం ఉత్వర్వులు విడుదల చేసింది.

కూటమి ప్రభుత్వం ఏర్పడగానే...

కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏర్పడగానే కొత్త కరస్పాండెంట్‌గా రత్నకుమార్‌ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఆగమేఘాలమీద స్కూల్‌కు వచ్చి కరస్పాండెంట్‌గా విధుల్లో చేరారు. వచ్చిన వెంటనే స్కూల్‌ను మూసివేసే ప్రతిపాదన జిల్లా కలెక్టర్ వద్ద పెట్టినట్టు సీబీఎం చర్చి, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ. మొదటి సమావేశంలోనే పాఠశాల తనదేనన్న ధీమాతో అమ్మకానికి పెట్టినట్టు వారు ఆరోపిస్తున్నారు. పట్టణానికి చెందిన నలుగురు బడాబాబులు ఇప్పటికే అతనితో ఒప్పంద పత్రాలను రాసుకున్నట్టు సీబీఎం చర్చి ప్రతినిధుల వాదన.

సంస్థ పేరున ఉన్న భూమి జిరాయితీగా ఎలా మార్చారో?

సీబీఎం పాఠశాలకు ఇక్కడ ఎకరా 22 సెంట్ల స్థలం ఉంది. అది గతేడాది వరకు నాటి ప్రభుత్వంలో ప్రభుత్వ భూమిగా, పాఠశాలకు చెందినదిగా ఆన్‌లైన్లో ఉండేదు. కూటమి ప్రభుత్వం రాగానే పాఠశాల స్థలం మొత్తం ముత్తాబత్తుల రత్నకుమార్ పేరుపైకి మారింది. అప్పట్లో ఈ స్థలం రిజిస్ట్రేషన్ కూడా సీబీసీఎన్‌సీ పేరుమీదే రిజిస్టర్ అయింది. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా ఓ వ్యక్తిపేరు మీద ఎలా మారిందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న!. అలాగే, ఇక్కడి మార్కెట్ ధర ప్రకారం ఈ స్థలం విలువ సుమారు 100 కోట్లు. ప్రభుత్వంలోని బడాబాబులే స్కూల్‌ను ఎత్తేసి డబ్బులు కొట్టేద్దామన్న నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఆ మేరకు రిజిస్ట్రేషన్ చేసి బహిరంగ మార్కెట్‌లో విక్రయించే కుట్ర నడుస్తోందని సీబీఎం చర్చి, విద్యాకమిటీ ప్రతినిధులు, ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ నాయకులు బహిరంగగానే విమర్శిస్తున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం



పాఠశాల మూయవద్దని మండల, జిల్లా, రీజనల్ స్థాయి అధికారులందరికీ వినతిపత్రాలు అందజేశాం. స్థలాన్ని విక్రయించాలనే ఉద్దేశంతోనే మూసేయమంటున్నారు. రత్నకుమార్ అనే వ్యక్తి చైర్మన్‌గా రావడమే నిబంధనలకు విరుద్ధం. అధికారులు, నాయకులు చొరవ తీసుకుని పాఠశాల మూతను అడ్డుకోవాలి.

– కె.అదృష్టకుమార్, అధ్యక్షుడు, సీబీసీఎన్‌సీ

పాఠశాలను కొనసాగించాలి



పాఠశాలకు ఎంతో చరిత్ర ఉంది. దీనిని కొంతమంది స్వార్థపరులు విక్రయించడానికి చూస్తున్నారు. దీనిని అడ్డుకోవాలి. 15 మంది విద్యార్థినులు ఉన్నప్పుడు గతంలో రికగ్నైజ్ అయింది కదా! ఇప్పుడు 18 మంది విద్యార్థినులు ఉన్నప్పుడు ఎందుకు రికగ్నైజ్ కాదు.? ప్రభుత్వం చర్యలు తీసుకుని స్కూల్‌ను కొనసాగించాలి. – గొంటి వేణు, సీబీఎం చర్చి ప్రెసిడెంట్, బొబ్బిలి

స్కూల్‌ను కొనసాగిస్తాం



పాఠశాలను విక్రయించేది లేదు. స్కూల్‌ను కొనసాగిస్తాం. అవసరమైతే ఇంగ్లిష్ మీడియం స్కూల్ చేస్తాం. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిని చూసి జనాలు నోరెళ్ల బెడతారు. ఆ రోజు తొందర్లోనే వస్తుంది.

– రత్నకుమార్, కరస్పాండెంట్

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే

విజయనగరం అర్బన్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందించిన 75 మంది ఉపాధ్యాయులకు విద్యాశాఖ అవార్డులను ప్రకటించింది. అవార్డు గ్రహీతల జాబితాను కలెక్టర్ డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్, డీఈఓ ఎన్.ప్రేమకుమార్ బుధవారం విడుదలచేశారు. వీరందరికీ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. అవార్డులకు ఎంపికన వారిలో..

ప్రధానోపాధ్యాయులు:

వల్లూరి అరుణకుమార్ (జెడ్పీహెచ్ఎస్ కంకటాపల్లి), కర్రి సూర్యనారాయణ (జీటీడబ్ల్యూహెచ్ఎస్, నెల్లిమర్ల), ఎస్.ఉమాలక్ష్మి (జీటీడబ్ల్యూహెచ్ఎస్(జీ) విజయనగరం), కె.రామకృష్ణ పట్నాయక్ (జీటీడబ్ల్యూహెచ్ఎస్ తాటిపూడి).

స్కూల్ అసిస్టెంట్లు:

శ్రీకల మురహరరావు (మెట్టపల్లి), పొట్నూరు శివాజీ (ధర్మవరం), ఎంఎన్‌పీ భాగ్యలక్ష్మి, వన్నల సౌదామణి, పట్టిక రమేష్ (కస్పా మున్సిపల్ స్కూల్, విజయనగరం), బొండపల్లి దర్గయ్య (పెదమజ్జిపాలెం), ఎన్.రమేష్ (ఎన్ఎస్‌పేట, బొబ్బిలి), రావిపల్లి వాసుదేవరావు (తిప్పలవలస), ఆర్.వి.జగన్నాథనాయుడు (ఎంపీయూపీఎస్ పెనుబాక, రాజాం), నాయుడు మేరీ దేవేనతల్లి (మెట్టపల్లి), కందుల ఈశ్వరరావు (పెడండిపల్లి), కంట జయప్రకాశ్‌బాబు (జక్కువ), మసడ అప్పలనాయుడు (లోగిశ), మక్కువ బాలకృష్ణ (జమ్మునారాయణపురం), సింగారపు రవీంద్ర (కె.కొప్పలవలస), మీసాల వెంకటరమణ (కె.పాలవలస, గరివిడి), సూర జయకృష్ణ (వంగర), సివికు బంగారయ్య (తంగుడుబిల్లి), బొమ్మినాయుని శ్రీనివాసరావు (జక్కువ), తాతా నాగేశ్వరరావు (గోవిందపురం), గాడి అరుణకుమారి (జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ ఎస్.కోట), బారు వేణు (మెట్టవలస), ఎస్.మణికుమారి (మహరాజుపేట), వీఎస్ఆర్ఎస్ ప్రసాద్ (పెదతాడివాడ), మైలాపిల్లి రాజు (శివరాం), ఎ.రవిశంకర్ (సోంపురం), ఎల్.టి.వెంకటరమణ (వాడాడ), ఎం.ఉదయకుమార్ (కాపుశంభాం), కెంబూరు వెంకటరాత్నం (కేజీబీవీ, బాడంగి), ఎస్.శ్రీనివాసరావు (పూల్‌బాగ్, విజయనగరం), తిరుమరెడ్డి రామారావు (పతివాడ), కాకర వెంకట జోగారావు (జీటీడబ్ల్యూఏహెచ్ఎస్ నెల్లిమర్ల), పాండ్రంగి రమేష్ (కేవల్‌పురం), తుపాకుల సత్యనారాయణ (తొండ్రంగి), పి.ప్రమీల (నెల్లిమర్ల), ఎస్.ప్రసాదరావు (చింతాడ), డి.మురళీధరరావు (నెల్లిమర్ల), నట్ట విజయశాంతి (ఎస్.కోట), వాకం చిన్నంనాయుడు (లక్కిడాం స్కౌట్స్ అండ్ గైడ్స్), ఎస్.కనకలక్ష్మి (జెడ్పీహెచ్ఎస్ మెట్టపల్లి, స్కౌట్స్ అండ్ గైడ్స్).

ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు:

బొమ్మన ఈశ్వరరావు (ఎంపీపీఎస్, కోటగండ్రేడు), సీహెచ్.చిరంజీవిరావు (జెడ్పీహెచ్ఎస్, వియ్యంపేట), రెడ్డి శంకరరావు (ఎంపీపీఎస్, డబ్బిరాజుపేట), కొండేటి వెంకటరావు (జీటీడబ్ల్యూఏహెచ్ఎస్, ఎస్.కోట), బి.జానకిరావు (ఎంపీపీఎస్, సిరిపురం)

సెకండరీ గ్రేడ్ టీచర్లు:

ఐ.శ్రీనివాసరావు (ఎంపీయూపీఎస్, గనివాడ), షణ్ముకుని రోజారమణి (ఎంపీపీఎస్, వెదుల్లవలస), డి.లక్ష్మణరావు (ఎంపీపీఎస్. గొల్లపేట), సీహెచ్.రమణ (ఎంపీపీఎస్, పణుకువలస), జి.సోమేశ్వరావు (ఎంపీపీఎస్, బొండపల్లి), జీఎస్‌పీ నాయుడు (ఎంపీపీఎస్, వీఆర్‌పేట), ఎస్.సంతోష్ కుమార్ (పుచ్చల ఎంపీఎల్ కార్పొరేషన్ స్కూల్), ఎం.శ్రీరాములు (ఎంపీపీఎస్, మొగిలివలస), జి.శ్రీదేవి (ఎంపీపీఎస్, సీతంపేట కొత్తవలస), టి.రామకృష్ణ (ఎంపీపీఎస్, కుద్దువలస), సీహెచ్ పైడితల్లి (ఏపీపీఎస్, కోరాడపేట), జి.వెంకటరావు (ఎంపీపీఎస్, కింతలివానిపేట), ఎ.పద్మావతి (ఎంపీపీఎస్, పెంట, బొబ్బిలి), జి.భారతి (ఎంపీపీఎస్, దేశపాత్రునిపాలెం), ఎస్.ఉషారాణి (ఏపీపీఎస్, తాలాడ, సంతకవిటి), కె.కృష్ణకుమారి (ఎంపీపీఎస్, కొత్తవలస), ఎం.రమణ (ఎంపీపీఎస్, చిన్నారావుపల్లి), వై.మోసేస్ (ఎంపీపీఎస్, అలజంగి), కె.రమణ (ఎంపీపీఎస్, తాతావారికిట్టలి, గుర్ల), వై.సీతంనాయుడు (ఎంపీపీఎస్, ఎ.వి.పురం), జి.శశికళ (ఎంపీపీఏ, కృష్ణాపురం), ఎ.శైలజ (ఎంపీపీఎస్, టీపీవలస), యు.అరుణకుమారి (ఎంపీపీఎస్ కె.సుంకపాలెం), ఎం.నాగభూషణరావు (ఎంపీపీఎస్, కొత్తవలస).